క్లుప్తంగా

సింహాచలం అప్పన్నసేవలో ఎమ్మెల్యే


ఎమ్మెల్యే వెంకటేగౌడ కుటుంబం

పలమనేరు: పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ శుక్రవారం తన కుటుంబ సభ్యులతో కలసి సింహాచలం అప్పన్నను దర్శించుకున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించి జగనన్న ముఖ్యమంత్రిగా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

రైతులకు నష్ట పరిహారం పంపిణీ


చెక్కులను పంపిణీ చేస్తున్న గంగాధరం

సోమల: పంటలు నష్టపోయిన రైతన్నలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ గంగాధరం రాయల్ అన్నారు.శుక్రవారం మండలంలోని పెద్ద ఉప్పరపల్లె, అన్నెమ్మగారిపల్లె, పేటూరు, ఆవులపల్లె పంచాయతీలలో ఏనుగుల బారిన పంటలు నష్టపోయిన 17 మంది రైతులకు రూ.2.17 లక్షల చెక్కులను ఆవులపల్లె సచివాలయంలో బాధిత రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండరాజు, ఎంపీటీసీ అపరాజిత, మాజీ ఎంపీటీసీ శ్రీరాములు, వైఎస్సార్ సీపీ నేత వెంకటరమణ, ఎఫ్ఎస్ఓ ధనంజయుడు, ఎఫ్‌బీఓ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ, ఇళ్ల స్థలాలను గుర్తించాలి

రొంపిచెర్ల: గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ స్థలాలను, ఇళ్ల స్థలాలను సర్వే చేయాలని ఎంపీడీఓ రాజేంద్ర ఆదేశించారు. శుక్రవారం ఆయన బొమ్మయ్యగారిపల్లె గ్రామ సచివాలయంలో స్వామిత్వ -జగనన్న భూ సక్షా పథకం జగనన్న శ్వాశత భూ హక్కు పథకంపై అవగాహన కల్పించారు. డీటీ వెంకటరమణ, సచివాలయ కన్వీనర్ వెంకటరమణ, కార్యదర్శి హరిబాబు, వీఆర్వో మహేష్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణుల సంబరాలు

పుంగనూరు: జగనన్న చేదోడు పథకం కింద నాయీ బ్రాహ్మణులకు రూ.10 వేలు ఆర్థిక సహాయం చేసినందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ శుక్రవారం సీఎం, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి చిచిత్రపటాలు ప్రదర్శిస్తూ సంబరాలు నిర్వహించారు. సంఘ నాయకుడు హేమంత్, లయన్స్ క్లబ్ జిల్లా పీఆర్‌ఓ డాక్టర్ శివ, దళిత నాయకుడు రాజు, సభ్యులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆందోళన

పలమనేరు: పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద యూటీఎఫ్ పలమనేరు డివిజన్ నేతలు ఆందోళన చేశారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రకాష్, జిల్లా నాయకులు ప్రసన్నకుమార్, కృష్ణమూర్తి, బాబు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ మృతి

పుంగనూరు: పట్టణంలోని సీనియర్ జర్నలిస్ట్ దాసరి కృష్ణారెడ్డి(70) శుక్రవారం మృతి చెందారు. ఆయన పలు పత్రికల్లో పనిచేశారు.

ఎకో టూరిజంతో ఆదర్శంగా బోయకొండ

- ఎన్నికల్లోపు అభివృద్ధి పనులు పూర్తి
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

చౌడేపల్లె: బోయకొండను ఎకో టూరిజం ద్వారా పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శంగా నిలపడమే లక్ష్యమని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పునరుద్ఘాటించారు. పుంగనూరు నియోజకవర్గంతోపాటు చిత్తూరు జిల్లాను ఊహించని రీతిలో అభివృద్ధి చేశామని ఆయన స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లోపు బోయకొండ గంగమ్మ ఆలయం వద్ద పలు అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయించాలని నూతన పాలక మండలి చైర్మన్ నాగరాజరెడ్డికి సూచించారు. శుక్రవారం బోయకొండలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, నూతన పాలకమండలికి అభినందన సభలో మంత్రి మాట్లాడారు. గత పాలక మండలి మాజీ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ, ఈఓ చంద్రమౌళి బోయకొండ అభివృద్ధి విషయంలో చేసిన సేవలు అభినందనీయమని ప్రశంసించారు. వారిని ఆదర్శంగా తీసుకుని ప్రస్తుత పాలక మండలి అదేతీరులో ముందుకుపోవాలని మార్గదర్శనం చేశారు. వారంలో మూడు రోజులు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించాలన్నారు. పుంగనూరు ప్రాంతాన్ని ఒకే కుటుంబం 30 ఏళ్ల పాలించిందని, గతంలో తాను ప్రతిపక్షనేత శాసనసభ్యుడిగా ఉంటూ నియోజకవర్గం అభివృద్ధి చేయలేకపోయానని, జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం ఆశీస్సులతో అభివృద్ధిని పరుగులు తీయిస్తున్నట్లు చెప్పారు. పురాతన దేవాలయాలతో పాటు ముస్లిం మైనార్టీలకు షాదీమహల్, మసీదుల నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి, చంద్రబాబుకు మధ్య నక్కకు–నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని, మళ్లీ ప్రజలందరూ సీఎంగా జగన్ మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలన్నారు.


130 సీసీ కెమెరాల కంట్రోల్ రూమును ప్రారంభించి పరిశీలిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి తదితరులు, గంగాపురంలో ముఖద్వార నిర్మాణానికి శంకుస్థాపన




చౌడేపల్లె బోయకొండ కార్యక్రమానికి హాజరైన జనంలో ఓ భాగం
గజమాలతో మంత్రికి సత్కారం

తొలుత బోయకొండ గంగమ్మ ఆలయంలో మంత్రి దంపతులకు నూతన పాలక మండలి గజమాలతో సత్కరించింది. అలాగే భవానీనగర్‌లో పాల ఏకరి కార్పొరేషన్ డైరెక్టర్ లడ్డూ రమణ, రఘు, మునికృష్ణమనాయుడు ఆధ్వర్యంలో గజమాలతో స్వాగతించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, జానపద సాంస్కృతిక కళల రాష్ట్ర చైర్మన్ కొండవీటి నాగభూషణం, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శులు బైరెడ్డిపల్లె కృష్ణమూర్తి, రెడ్డెప్ప, రెస్కో చైర్మన్ సెంథిల్‌కుమార్, కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, ఎంపీపీలు అక్కిసాని భాస్కర్‌రెడ్డి, రామమూర్తి, జెడ్పీటీసీ దామోదరరాజు, వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ రమేష్‌బాబు, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కళ్యాణ్‌భరత్ తదితరులు పాల్గొన్నారు.


చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప

ప్యాకేజీల కోసమే దత్తపుత్రుడి పోరాటం: ఎంపీ

చంద్రబాబు ఇచ్చే ప్యాకేజీల కోసమే దత్తపుత్రుడు పవన్ కల్యాణ్ పోరాటం చేస్తారని చిత్తూరు ఎంపీ ఎన్.రెడ్డెప్ప అపహాస్యం చేశారు. పుంగనూరు అభివృద్ధితో పాటు ఏ కష్టమొచ్చినా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అండగా ఉంటారన్నారు. ఈ ప్రాంతంలో కొందరు వచ్చి ఏటీఎం కార్డులు, టోకెన్లు ఇస్తారని వారి మాటలను నమ్మరాదన్నారు. చంద్రబాబు జీవితం ఇక జైలుకే అంకితమని, ప్యాకేజీ స్టార్‌కు దిక్కు తెలియక తూకం ఎక్కడ ఎక్కువగా ఉంటే అక్కడ వాలిపోవడానికి ఎదురుచూస్తుంటాడని ఎద్దేవా చేశారు.

అభివృద్ధిని అడ్డుకున్న తుచ్ఛుడు చంద్రబాబు


తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి

చౌడేపల్లె: తాగు, సాగునీటి కోసం వేల కోట్ల రూపాయలతో మూడు రిజర్వాయర్లను నిర్మిస్తుంటే ఉద్దేశపూర్వకంగా కోర్టులకెళ్లి వాటిని అడ్డుకున్న తుచ్ఛుడు చంద్రబాబు నాయుడు అని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి విమర్శించారు. శుక్రవారం బోయకొండలో నిర్వహించిన ప్రారంభోత్సవాల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రాజెక్టుల సాధనకు ప్రభుత్వం కృషి చేస్తే, వాటికి ఫలితం రానీయకుండా బాబు అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. దుర్మార్గపు ఆలోచనలతో అభివృద్ధి నిరోధకుడిగా మారాడని దుయ్యబట్టారు. 'స్కిల్' స్కామ్ కేసులో సాక్ష్యాధారాలతో అతడిని అరెస్ట్ చేస్తే దీనిపై టీడీపీ శ్రేణులు రాద్ధాంతం చేస్తున్నాయని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై ఆరోపణలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. చంద్రబాబు ఏమైనా త్యాగశీలుడా? అని నిలదీశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంతో పరుగులు తీయిస్తున్న జగనన్న ప్రభుత్వానికి మరోసారి అధికారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆలయ జీర్ణోద్ధరణకు రూ.కోటి మంజూరు

రొంపిచెర్ల: మండలంలోని బొమ్మయ్యగారిపల్లె గ్రామ పంచాయతీ చెన్న కేశవస్వామి ఆలయ జీర్ణోద్ధరణకు ప్రభుత్వం రూ.కోటి మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసిందని మండల వైఎస్సార్ సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు, ఆలయ కమిటీ చైర్మన్ కోటా వెంకటరమణ శుక్రవారం తెలిపారు. గతంలో మండలంలో పర్యటించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి చేసిన విజ్ఞప్తి మేరకు ఆయన స్పందించి ఆలయ నిర్మాణానికి తనవంతుగా రూ.20 లక్షలు విరాళమిచ్చారని తెలిపారు. దీంతో ప్రభుత్వం రూ.కోటి నిధులను మంజూరు చేసిందన్నారు. ఆలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, కోనేరు వంటి వాటికి మరో కోటి నిధులు అవసరం అవుతాయని మంత్రికి నివేదించడంతో ఆ నిధులు కూడా మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారని పేర్కొన్నారు.


చెన్న కేశవస్వామి ఆలయం

వేడుకగా గృహ ప్రవేశాలు



రొంపిచెర్ల: ప్రతి ఒక్కరికీ గూడు అవసరమని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. శుక్రవారం రొంపిచెర్ల గ్రామ పంచాయతీ డంపింగ్ యార్డు కాలనీలో గృహ ప్రవేశాల కార్యక్రమం వేడుకగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, 150 ఇళ్లకుగాను 45 ఇళ్ల పనులు పూర్తి చేశారన్నారు. మరో 300 మంది లబ్ధిదారులకు త్వరలోనే ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నీలుఫర్, ఎంపీడీఓ రాజేంద్ర, సర్పంచ్ ఇబ్రహీంఖాన్, నాగిరెడ్డి, కార్యదర్శులు నాగరాజ, రవిచంద్రబాబు, హౌసింగ్ ఏఈ యోగానంద్, వార్డు మెంబర్లు చిన్న నాగరాజ, లక్ష్మయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నియామకం

వి.కోట: బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిగా మండలానికి చెందిన శివరాజ్‌కుమార్ శుక్రవారం నియమితులయ్యారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని శివరాజ్ తెలిపారు.

పులిచెర్ల(కల్లూరు): రాష్ట్ర భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఉపాధ్యక్షుడిగా కల్లూరుకు చెందిన మాదాల లోకేష్ నియమితులయ్యారు. రాష్ట్ర బీజేవైఎంఅధ్యక్షుడు మిట్టా వంశీకృష్ణ తనకు నియామక పత్రం ఇచ్చినట్టు ఆయన చెప్పారు.

సేవ చేసే నాయకుడిని ఆదరించండి

శాంతిపురం: నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేసే నాయకుడిని ఆదరించాలని ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గ కోరారు. దసరా పురస్కరించుకుని శుక్రవారం సొన్నేగానిపల్లె పంచాయతీలో ఇంటింటికీ వెళ్లి మహిళలకు సారె అందజేసి ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రజలందరి సంక్షేమం, అభివృద్ధి కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శ్రమిస్తోంటే తన భర్త, ఎమ్మెల్సీ భరత్ నిత్యం కుప్పం ప్రజల సేవకు అందుబాటులో ఉన్నారని చెప్పారు. కరోనా కష్టకాలంలో కుటుంబానికి దూరంగా ఉన్నా కుప్పంలో పర్యటిస్తూ ప్రజలకు సాయం చేశారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో భరత్ భారీ మెజారిటీతో గెలిచేలా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్పర్సన్ వనిత, శాంతిపురం, గుడుపల్లె ఎంపీపీలు వసుంధర, వరలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు కృష్ణమూర్తి, నాగమ్మ, వరలక్ష్మి, ఏఎంసీ డైరెక్టర్ భవ్య, స్థానిక నాయకులు విజయకుమార్, ప్రభాకర్‌రెడ్డి, అయ్యప్పరెడ్డి పాల్గొన్నారు.


చీరలను అందజేస్తున్న ఎమ్మెల్సీ సతీమణి దుర్గ

జగనన్నే మళ్లీ సీఎం కావాలి

గంగవరం: ప్రభుత్వ పథకాలు కొనసాగి ప్రజలకు మంచి జరగాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పార్టీ నేతలు అన్నారు. 'జగనన్నే ముఖ్యమంత్రి ఎందుకు కావాలంటే..' కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లకు ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి, ఈ ప్రభుత్వంలో చేసిన, చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పలువురు వక్తలు అన్నారు. చంద్రబాబు పాలనలో టీడీపీ క్యాడర్‌కు మాత్రమే ప్రయోజనాలు చేకూరేలా పరిపాలన చేశారని, ప్రస్తుతం జగనన్న ప్రభుత్వ పాలనలో దళారీలతో పని లేకుండా బటన్ నొక్కితే నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ పథకాల ఫలాలు చేరుతున్నాయన్నారు. విద్యార్థులకు అమ్మఒడి, గ్రామాల్లోనే సచివాలయాలు, నాడు–నేడుతో పాఠశాలల అభివృద్ధి, వలంటీర్లతో ఇంటి ముంగిటకే ప్రభుత్వ పథకాలు, విద్య, వైద్యం, అక్కచెల్లెమ్మలకు ఆసరా లాంటి గొప్ప కార్యక్రమాలు అమలు చేస్తూ అర్హత కలిగిన ప్రతి కుటుంబమూ లబ్ధి పొందేలా సీఎం సుపరిపాలన చేస్తున్నారన్నారు. 2024లో మళ్లీ వైఎస్సార్ సీపీనే అధికారంలోకి వచ్చేలా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన మేలు గురించి చాటిచెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గిరిరాజురెడ్డి, వినోద్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఎమ్మెల్సీ ఆర్థిక సాయం

రామకుప్పం: మండలంలోని పల్లికుప్పం గ్రామానికి చెందిన సావిత్రమ్మ శుక్రవారం మృతి చెందింది. ఇది తెలుసుకున్న చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ స్థానిక వైఎస్సార్ సీపీ నేతల ద్వారా అంత్యక్రియల నిమిత్తం మృతురాలి కుటుంబానికి రూ.10వేలను అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు నాగభూషణం నాయక్, శ్రీనివాసులు, మోహన్‌రెడ్డి, రాజారెడ్డి, బాషా, రామ్మూర్తి, మునిరాజ్ గౌడు పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

చెరుకువారిపల్లె పీహెచ్‌సీ తనిఖీ

సదుం: మండలంలోని చెరుకువారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం డీఎంహెచ్‌ఓ ప్రభావతీదేవి ఆకస్మిక తనిఖీ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో అందుతున్న సేవలు, రెఫర్ కేసుల వివరాలు, వారికి చేస్తున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే పీహెచ్‌సీ పరిధిలో గర్భవతుల నమోదు, హై రిస్క్ గర్భవతులకు అందుతున్న సేవలను, సురక్షిత కాన్పులకుగాను తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. ప్రై డే, డ్రై డే జరుగుతున్న గృహాలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు, వైద్యాధికారులు శిరీష, చరణ్, పర్యవేక్షకులు ఉదయ్ బాస్కర్, నీలకత, కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్ రషీద్ పాల్గొన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ ప్రభావతీదేవి

పోలీసుల రక్తదాన శిబిరం

వి.కోట: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని ముందస్తుగా నిర్వహించిన రక్తదాన శిబిరానికి మంచి స్పందన లభించిందని వి.కోట సీఐ లింగప్ప శుక్రవారం తెలిపారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పోలీసులు, స్థానికులు మొత్తం 23 మంది రక్తదానం చేశారని ఆయన చెప్పారు.



జెర్సీ జాతుల దూడల ప్రదర్శన



సదుం: పశుగణాభివృద్ధి సంస్థ, రాష్ట్రీయ గోకుల మిషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జెర్సీ జాతుల దూడల ప్రదర్శన మండలంలోని పాట్టింవారిపల్లెలో నిర్వహించారు. నేటి దూడలే..రేపటి ఆవులని, దూడలకు సకాలంలో నట్టల నివారణ మందులు వేయడంతోపాటు వ్యాధి నిరోధక టీకాలను వేయించినట్లైతే ఆరోగ్యంగా ఉంటాయన్నారు. సోమల ప్రాంతీయ పశువైద్య సహాయకులు శ్రీనివాసులు నాయుడు మాట్లాడారు. గొంగివారిపల్లె సర్పంచ్ నారాయణరెడ్డి, పశువైద్యాధికారులు సుబ్రమణ్యం, తాబ్రీన్ బాషా, చందనప్రియ, మునిచంద్ర, పలువురు నేతలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు వస్తుసామగ్రి వితరణ

పలమనేరు: మండలంలోని కొలమాసనపల్లె క్లస్టర్‌లోని తొమ్మిది అంగన్‌వాడీ సెంటర్లకు అవసరమైన స్టౌలు, కుక్కర్లు, గ్లాసులు, కప్పులు, జాతీయ నాయకుల చిత్రపటాలను పట్టణానికి చెందిన సామాజిక సేవకులు శ్రీపురం సీతారామయ్య వైఎస్సార్ సీపీ నాయకులు రత్నారెడ్డి, గంగిరెడ్డితో కలసి శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీడీపీఓ ఇందిరా ప్రియదర్శిని, సూపర్‌వైజర్ నజ్మా షేక్, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.



'ఆరోగ్య సురక్ష'కు స్పందన

- మామడుగులో 509 మందికి..

గంగవరం: మండలంలోని మామడుగు జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మొత్తం 509 మందికి స్థానిక వైద్యాధికారులతో పాటు స్పెషలిస్టులు వైద్యపరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇతర వ్యాధులతో బాధపడుతున్న 15మందిని ఆరోగ్యశ్రీ కింద రెఫర్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, వైద్యాధికారి నారాయణస్వామి, సచివాలయ ఉద్యోగులు, ఆరోగ్య సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

చలమంగళంలో 242 మందికి వైద్య పరీక్షలు

పెద్దపంజాణి: మండలంలోని చలమంగళం వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. మొత్తం 242 మందికి వైద్యాధికారులు కావ్యశ్రీ, క్రిష్ణమిత్ర, మౌనిక, మురళి, సురేష్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఒకరిని ఆరోగ్యశ్రీకి రెఫర్ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రజలకు అవగాహన నిమిత్తం ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను ప్రజా ప్రతినిధులు, అధికారులు పరిశీలించారు. సర్పంచ్ ఫజిలా భాను, ఎంపీడీఓ అబ్దుల్ రహీం, తహసీల్దార్ లోకేశ్వరరావు, ఎంఈఓ తులసీరాం, ఈఓపీఆర్‌ఆర్డీ శారదాదేవి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, నాయకులు లతీఫ్, రాజారెడ్డి, సన్నపరెడ్డి, క్రిష్టప్ప, ఎంఆర్పీ సుధాకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆల్లపల్లెలో 247 మందికి..

బైరెడ్డిపల్లె: మండలంలోని ఆల్లపల్లె సచివాలయ పరిధిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 247 మంది రోగులకు వైద్యాధికారులు అరుణ్‌కుమార్, శాలిని, మిథున్ చక్రవర్తి, రమ్యకుమారి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సర్పంచ్ రమణారెడ్డి, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.


గంగవరం: మామడుగులో...


బైరెడ్డిపల్లె: ఆల్లపల్లెలో..




రామకుప్పం : కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ విజలాపురం బాబురెడ్డి, గుడుపల్లె : అగరంలో..

విజలాపురంలో కంటి వైద్య పరీక్షలు

రామకుప్పం: మండలంలోని విజలాపురం సచివాలయంలో శుక్రవారం పీహెచ్‌సీ వైద్యాధికారి అల్తాఫ్ హుస్సేన్ ఆధ్వర్యంలో వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ విజలాపురం బాబురెడ్డి చేతుల మీదుగా 97 మందికి కళ్లద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు. వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బాబురెడ్డి కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు వెంకట్రామే గౌడు, డాక్టర్ సాదియా, పంచాయతీ కార్యదర్శి బాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అగరంలో 265 మందికి..

గుడుపల్లె: మండలంలోని అగరంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శి బిరంలో 265 మందిని పీహెచ్‌సీ వైద్యులు యశ్వత్‌రెడ్డి, డిల్‌ఫిన్, కుప్పం ఏరియా ఆసుపత్రి వైద్యులు పరీక్షించి మందులు పంపిణీ చేశారు. అలాగే కళ్లద్దాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తాజ్ మస్రూర్, డీటీ కిరణ్, సర్పంచ్ రామమూర్తి, నాయకులు వెంకటాచలం, ఎంపీటీసీ వెంకటేశు, సీతారాంగౌడు, వెంకటస్వామి, కార్యదర్శి శివశంకర్ పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకారాల్లో దర్శనం




పలమనేరులో.., పుంగనూరులో.., వి.కోటలో..


పెద్దపంజాణిలో..,


బైరెడ్డిపల్లెలో

పలమనేరు: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పాతపేట ఎస్టీకాలనీలో దుర్గమ్మ మహాలక్ష్మిగా, ఎద్దుల సంతవీధిలో సంతానలక్ష్మిగా, బసవన్నగుడిలో మహాలక్ష్మిగా దర్శనమిచ్చారు. ఆయా ప్రాంతాల్లోని భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

సంతానలక్ష్మి అవతారంలో మలాలమ్మ

గంగవరం: మండలంలోని మేలుమాయి క్రాస్ వద్ద ఉన్న శ్రీమలాలమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు సంతానలక్ష్మి అవతారంలో భక్తులను కటాక్షించారు. భక్తులకు అన్న ప్రసాదాలను మేదర సంఘం వితరణ చేసింది.


రొంపిచెర్ల: నగలు సమర్పిస్తున్న సుబ్బరామయ్య

సరస్వతీదేవిగా దుర్గమ్మ

పెద్దపంజాణి: మండలంలోని శంకరాయలపేట దొరచెరువు కట్టపై ఉన్న దుర్గమ్మ ఆలయంలో శుక్రవారం అమ్మవారు శ్రీ సరస్వతీదేవి అలంకారంలో భక్తులను కటాక్షించారు. ఉదయం అమ్మవారికి అర్చకులు నాగరాజ గురుకుల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

మహాలక్ష్మీదేవి అలంకరణలో సల్లాపురెమ్మ

బైరెడ్డిపల్లె: బైరెడ్డిపల్లె ఎస్సీ కాలనీలోని శ్రీసల్లాపురెమ్మ ఆలయం, బాటగంగమ్మ ఆలయాల్లో అమ్మవారు శుక్రవారం మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు స్కంధమాతగా కటాక్షించారు.

సరస్వతీదేవిగా కటాక్షం

వి.కోట: స్థానిక శ్రీ వాసవీమాత, దుర్గామాత అమ్మవార్లు చదువుల తల్లి సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం అమ్మవార్లకు నిర్వహించిన ఉయ్యాలసేవ కార్యక్రమంలో వందలాది మంది మహిళా భక్తులు లలితా సహస్రనామార్చన చేశారు.


బైరెడ్డిపల్లె: వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో

పెద్దమల్లెలలో..

రొంపిచెర్ల: మండలంలోని పెద్దమల్లెలలో చౌడేశ్వరి ఆలయంలో శుక్రవారం అమ్మవారిని పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరణ చేశారు. సుబ్బరామ్మయ్య దంపతులు అమ్మ వారికి రూ.10 వేల విలువైన నగలను సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు నూలు రెడ్డెప్ప, ప్రేమానందం, ఎన్ సీ.రెడ్డెప్ప, రెడ్డెప్ప, వసంతమ్మ, శంకరయ్య పాల్గొన్నారు.

పుంగనూరులో..

పుంగనూరు: నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ బోగనంజుండేశ్వరస్వామి ఆలయంలో పార్వతీదేవిని సరస్వతిదేవి అలంకారం, శ్రీవిరూపాక్షి మారెమ్మను వెన్నతో అలంకరించారు. నాగపాళ్యంలోని మార్వాడీలు అమ్మవారిని సరస్వతీదేవి రూపంలో ఏర్పాటు చేసి పూజలు చేశారు. శ్రీచాముండేశ్వరి అమ్మవారిని, శ్రీవాసవి కన్యకా పరమేశ్వరిదేవిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.